నవతెలంగాణ మహబూబ్‌నగర్
1 బుధవారం 10 మే 2023

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ తిరుమలగిరి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను రైతుబంధు జిల్లా డైరెక్టర్ కొండ లక్ష్మయ్య టీఆర్ఎస్ నాయకులు వడ్ల శేఖర్ రైతు సేవ సహకార సంఘం వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ రమణారెడ్డి జములయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సమితి జిల్లా డైరెక్టర్ కొండా లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన వారి ధాన్యాన్ని మధ్యదారుల ప్రమేయం లేకుండా కొనుగోలు చేస్తున్నారన్నారు. డబ్బులు నేరుగా రైతు ఖాతాలో జమవుతాయన్నారు. ఇది రైతుకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెస్త యాదయ్య, శ్రీనివాసులు, నారాయణరెడ్డి ,బాల్ రెడ్డి శ్రీనివాసులు, డిఆర్డిఏ అధికారి శారద, ఏవో కిరణ్ కుమార్, ఏఈఓ రమేష్ ,విష్ణు చారి, రైతులు పాల్గొన్నారు.

రెండు సంవత్సరాల కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ వనపర్తి రూరల్

డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ కోర్సులకు గాను 2023-2025 సంవత్సరం నందు ప్రవేశమునకు కంప్యూటర్ బెస్ డ్ ద్వారా నిర్వహించబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఆసక్తికరవారు 22 /4 2023 నుండి 22 /5 /2023 వరకు ఆన్లైన్లో అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. మిగతా వివరాల కొరకు%http// deecet.cdse.telangana.gov.in% నందు సంప్రదించగలరు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

- సత్తా చాటిన కేజీబీవీ కళాశాలల బాలికలు
- మెరిసిన మైనార్టీ విద్యార్థులు
- బాలుర కంటే బాలికలదే పై చేయి
- విద్యార్థులు ఉన్నత విద్యకు సన్నద్ధం కావాలి



ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కేజీబీవీ కళాశాలల ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన మైనార్టీ గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరం పరీక్షలలో బాలికలు పై చేయి సాధించారు.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం పరీక్షలలో బాలికలు పై చేయి సాధించారు. మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల్లోనూ వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 కేజీబీవీ పరీక్షా ఫలితాల్లో విద్యార్థినిలు తమ సత్తా చాటారు. ఒకటి రెండవ సంవత్సరలలో 70 పాయింట్ 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 65.24 శాతం కాగా రెండవ సంవత్సరంలో 70 శాతం ఉన్నారు.తెలకపల్లి మొదటి స్థానం చివరి స్థానంలో పెంట్లవెల్లి కేజీబీవీలు నిలిచాయని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కేజీబీవీ కళాశాలల ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. విద్యార్థులను అభినందించిన మైనార్టీ గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట్, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో కొనసాగుతున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలల ప్రిన్సిపాల్‌ను ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనార్టీ గురుకులాల్లో 87.3 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది మైనార్టీ గురుకుల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించి.. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లాలోని మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మైనార్టీ గురుకులాలు కృషి చేశాయి. వనపర్తి జిల్లాలో మొదటి సంవత్సరం బాలురు 2008 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1126 మంది ఉత్తీర్ణత సాధించారు. 43శాతం నమోదయింది. బాలికలు 5648 మంది విద్యార్థినీలు పరీక్ష రాయగా 3010 మందిరా ఉత్తీర్ణత పోందారు. ఇక్కడ 53 శాతం ఉత్తీర్ణత నమోదయింది. రెండవ సంవత్సరంలో బాలురు 20018 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒక వెయ్యి ఒక వంద 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 56 ఉత్తీర్ణత శాతం నమోదయింది. ఇక్కడ మొదటి సంవత్సరంలో రెండువేల 47 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1629 మంది ఉత్తీర్ణులయ్యారు ఇక్కడ 65శాతం ఉత్తీర్ణత నమోదైయింది. ఈ జిల్లాలో మొత్తం 5648 మంది పరీక్ష రాయగా 310 మంది పాసయ్యారు 53శాతం ఉత్తీర్తత సాధించారు. నాగర్ కర్నూల్ లో రెండో సంవత్సరం 424 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2009 విజయం సాధించారు. ఇక్కడ 70.52శాతం నమోదయింది. ఇక రెండో సంవత్సరంలో 515 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 336 మంది మాత్రమే పాస్ అయ్యారు. 65.24 శాతం నమోదయింది. గద్వాల జిల్లాలో రెండో సంవత్సరంలో 3238 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1955 మంది పాసయ్యారు ఇక్కడ 60 ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరంలో 3453 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1684 మంది ఉత్తీర్ణత సాధించారు ఇక్కడ 48 శాతం ఉత్తినేత నమోదయింది. బాలికల విషయానికొస్తే ఇక్కడ 591 విద్యార్థులు పరీక్షలు రాయగా 428 మంది పాసయ్యారు. 72 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరంలో 698 మంది విద్యార్థులు పరిశీలనా 428 మంది పాసయ్యారు .ఇక్కడ 60శాతం ఉత్తీర్ణత నమోదయింది. మహబూబ్‌నగర్ మొదటి సంవత్సరంలో 8793 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 480 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 50 శాతం ఉత్తీర్ణత. నమోదయింది. రెండో సంవత్సరం 773 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 517 మంది విద్యార్థులు మాత్రమే పాసయ్యారు. ఇక్కడ 64శాతం ఉత్తీర్ణత నమోదయింది. విద్యార్థులు కళాశాలలో ఎదుర్కొన్న సమస్యలు ఉత్తీర్ణతపై తీవ్ర ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. కళాశాలలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ముఖ్యంగా సమయానికి పాఠ్యపుస్తకాలు అందజేయడమే గాక సరైన బోధన సిబ్బంది కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.అందుకే ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా కళాశాలలో ఉత్తీర్ణత శాతం పడిపోయింది. ఇక్కడ విద్యార్థులు మాత్రం కొంత మెరుగుదల సాధించారు.

విద్యార్థులు ఉన్నత విద్యకు సిద్ధం కావాలి



సోమవారం ఇంటర్మీడి యట్ రెండవ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభా కాంక్షలు. ముఖ్యంగా ఫెయిల్ అయిన విద్యార్థులు ఎటువంటి నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ఫెయిలైనా మరింత పట్టుదలతో ఉత్తీర్ణత సాధించి తీరాలి. విజయం సాధించిన వారు ఉన్నత చదువులకు వెళ్లేందుకు కృషి చేయాలి.

ప్రశాంత్
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన వాగ్దేవి కళాశాల విద్యార్థులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు వారు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు అంకిత ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలబడడం బైపీసీ విభాగంలో 989 మార్కులతో సానియా 989, అనుష్క 988, భాగ్యలక్ష్మి స్టేట్ టాపర్లుగా నిలిచారు. ఫస్ట్ ఇయర్ బైపిసి విభాగంలో 436 మార్కులతో స్టేట్ రెండో టాపర్ గా ఎంపీసీ విభాగంలో 464 మార్కులతో ముషఫా అలీ 464 మార్కులతో సోనియా అను విద్యార్థులు సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో కష్టపడి చదివి భవిష్యత్తులో ఒక ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఒక సెలబ్రిటీగా మారాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు, నాగేందర్ ,మేఘ్య నాయక్, నరేష్, సతీష్ రెడ్డి ,మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలల్లో రిసి విజయదుందుభి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిసివిద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోహించారని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళ వెంకట్ అన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని టపాకాసులు కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులలో 400 మార్కులు పైగా బైపీసీ విభాగంలో 120 మంది ఎంపీసీ విభాగంలో 115 మంది మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 900 మార్కులకు గాను 190 మంది విద్యార్థులు బైపీసీ విభాగంలో 900 పైగా మార్కులు సాధించిన వారు విద్యార్థులు 80 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఈ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో టాపర్ మమత

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జి. మమత బైపీసీలో 943 మార్కుల సాధించే కళాశాల టాపర్ గా నిలిచిందని కళాశాల జి వెంకటరమణ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలు వేలువరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు అత్యంత ర్యాంకులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 217 మంది చొప్పున ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో సీఈసీ విభాగంలో కే శ్రావణి 893, ఎంపీసీ విభాగంలో సి నర్మద 928, బైపిసి విభాగంలో మమతా 943, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం వరలక్ష్మి 447, బైపిసి విభాగంలో అఖిల 390, సీసీ విభాగంలో ఎస్ డి ముసఖాన్ 385 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం విద్యాభివృద్ధికి కృషి చేసిన విద్యార్థులు, ఆధ్యాపకం బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధించి కాలేజీ విజయభేరి మోగిస్తుందని భీమా వ్యక్తం చేశారు.

గడువు ముగిసిన విధుల్లో చేరని పంచాయతీ కార్యదర్శులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరింది.నిన్న ప్రభుత్వం మంగళవారం సాయంకాలం ఐదు గంటలలోపు విధులలో చేరకపోతే తొలగిస్తామంటూ నోటీసులు జారీ చేసింది. అయినా మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ముందు పట్టుదలతో అందరూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సాయంత్రం ఐదు గంటల వరకు దీక్షా శిబిరంలోని కూర్చున్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ఇచ్చిన మాట ప్రకారం నాలుగు సంవత్సరాలు ప్రభుత్వ ఆదేశాలు పాటించామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం స్పందించి మమ్ములను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 14 మండలాలలో 324 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. అధికారిక సమాచారం మేరకు విధులలో ఎవరు చేరలేదని తెలుస్తుందన్నారు. దీక్ష శిబిరానికి కాంగ్రెస్ పార్టీ న్యాయవాదులు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ ఆర్మీ అసోసియేషన్ పంచాయతీ సర్పంచుల సంఘం ప్రతినిధులు వచ్చి సంఘీభావం తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులకు బీజేపీ అండ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వం పై పోరాడేందుకు భారతీయ జనతా పార్టీ పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా ఉంటుందని, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి అన్నారు. మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని వారు లేనిదే గ్రామాల అభివృద్ధి జరగదన్నారు. అలాంటి పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మహిళా కార్యదర్శిలకు కనీసం ఆరు నెలలు ప్రసతి సెలవులు ఇవ్వాల్సి ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అత్యధికంగా గ్రామ పంచాయతీల అవార్డులు రావడం లో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని ఆయన గుర్తు చేశారు. వారి యొక్క శ్రమ కృషి వల్లే ఈరోజు కేంద్రం ఇస్తున్న గ్రామపంచాయతీ అవార్డులకు గ్రామపంచాయతీలు ఎంపిక కావడం జరిగిందని గుర్తుంచుకోవాలని వారన్నారు. ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని, లేని పక్షాన భారతీయ జనతా పార్టీ వారికి అండగా నిలిచి ప్రభుత్వంపై పోరాటానికి వెనుకాడబోదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి. అసెంబ్లీ కన్వీనర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అచ్చు గట్ల అంజయ్య, సుబ్రహ్మణ్యం, కోస్గి సతీష్ కుమార్, రాజు గౌడ్, రాజశేఖర్, చంద్రశేఖర్, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం

నవతెలంగాణ -బాలానగర్



రాజాపూర్ మండలంలోని తీర్మాలపూర్ గ్రామకి చెందిన ఉరడి మల్లయ్య(35) అకస్మాత్తుగా మంగళవారంమృతి చెందారు.వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీను, విష్ణు, యాదయ్య, కావలి రాజు, శ్రీను, రామస్వామి, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో 83శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు మొత్తం 128 మంది విద్యార్థుల పరీక్షలు రాయగ 107 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో 148 మంది విద్యార్థుల పరీక్షలు రాయగ 121 మంది విద్యార్థులు పాస్ అయినట్లు ప్రిన్సిపల్ వెంకటయ్య తెలిపారు. సెకండ్ ఇయర్ లో 83 శాతం ఫస్ట్ ఇయర్లో 82శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సీసీలో మండల టాపర్గా 1000 మార్కుల గాను 716 వినోద్ కుమార్ సాధించారు. ఎంపీసీలో మండల టాపర్‌గా 1000 మార్కుల గాను 864 మార్కులు భూమిక సాధించారని తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినీయుల ప్రతిభ

నవ తెలంగాణ- కృష్ణ

ఇంటర్ ఫలితాల్లో మండలంలోని హిందూపూర్ శివారులోని కస్తూర్బా గాంధీ విద్యానిలయం విద్యార్థినియులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు రెండో సంవత్సరంలో 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మంగళవారం విద్యానిలయం స్పెషల్ ఆఫీసర్ శాలిని తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో వి లక్ష్మి 448, బైపీసీలో కే మహేశ్వరి 415 మార్కులు సాధించారని పేర్కొన్నారు. సెకండ్ ఇయర్ బైపీసీలో ప్రకృతి 857, ఎంపీసీలో అంకిత 836 మార్కులు మొత్తం కళాశాల పర్సంటేజ్ 83శాతం సాధించినట్లు తెలిపారు.

వివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవ తెలంగాణ- మిడ్జిల్



వివోఓలకు ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలని వీవోఏల సంఘం మండల నాయకులు వెంకటయ్య తెలిపారు. సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అర్హులైన వివో ఏలకు సిసిగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సరిత, గీత ,శివ నీల, అంజమ్మ, దేవమణి, పాల్గొన్నారు.

కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- మాస్టర్ కేశవ్ అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు ,యువత సద్వినియోగం చేసుకోవాలని మాస్టర్ కేశవ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంతోష్ నగర్‌లో గల శ్రీ శ్రేష్ఠ స్కూల్లో కేశవ్ అకాడమీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల నుంచి వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కరాటే మాస్టర్ కేశవ్ గౌడ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా కేశవ్ గౌడ్ మాట్లాడుతూ మాస్టర్ కేశవ్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి జిల్లా కేంద్రంతో పాటు, పలు ప్రాంతాల్లో వేసవి సెలవులను పురస్కరించుకొని ప్రత్యేక కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో విద్యార్థులకు కరాటే, కిక్ బాక్సింగ్, జూడో, వెపన్ తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంతోష్ నగర్ లో వచ్చేనెల 10వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 8.30 గంటల వరకు వేసవి కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 8333999932 నెంబరును సంప్రదించాలని వారు కోరారు.



ఇంటింటికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గండీడ్



ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలపరిధిలోని పగిడ్యాల, బల్సర్ కొండ,కొండాపూర్, పంచాంగల్ తండ, మన్సూర్ పల్లి,సల్కర్ పేట్, చెన్నాయి పల్లితండా,రెడ్డిపల్లిల్లోపల్లెబాట కార్యక్రమం , అనంతరం సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రతి ఇంటికి ఏదోఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరు తుందన్నారు.దేశానికి తలమానికంగా నిలిచే విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు.గ్రామాల్లో పూర్తయిన పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లోబీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, కంపోస్ట్ షెడ్, క్రిమిటోరియం, వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టి పాఠశాలలో మౌలిక వసతులను కల్పించామన్నారు. రైతుబంధు ,రైతు బీమా,ఉచిత 24 గంటల కరెంటు వంటి అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్య మన్నారు. ఖాళీ స్థలం ఉన్న పేదలకు ఇల్లు నిర్మాణం కోసం మూడు లక్షలు గృహలక్ష్మి పథకం ద్వారా త్వరలో ఇవ్వబోతున్నా మన్నారు.అర్హులైన దళితులకు,దళిత బంధు ద్వారావిడతలవారీగా 10 లక్షలు ఇస్తామన్నారు.కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీఈశ్వరయ్య గౌడ్,పీఎసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ అశోక్ గౌడ్ రామ్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గోపాల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యా నాయక్, సీనియర్ నాయకులు రామ చంద్రారెడ్డి, కొండారెడ్డి,రమేష్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు,వివిధ గ్రామ సర్పంచులు రాణి, శ్రీనివాసులు,వనజ కర్ణాకర్ రెడ్డి,లక్ష్మి, నరసింహారెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

' జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వ బెదిరింపులు సరికాదు '

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం బెదిరింపులు సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం టీటీడి కళ్యాణ మండపం ముందు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతుగా ప్రసంగించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్ తో పాటుగా అనేక సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ఈనెల 9వ తేదీ సాయంత్రంలోపు విధుల్లో చేరాలని, లేని యెడల విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడడం అన్యాయమని ఇది అప్రజాస్వామిక నియంతృత్వ చర్యని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి అన్నారు. నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో జేపీఎస్‌ల, ఓపీఎస్ ల నిరసనకు మద్దతు తెలిపి, జూనియర్ పంచాయతీ సెక్రటరీలు (జేపీఎస్), ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీ (ఓపీఎస్?) లకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. వారి సమస్యలను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ప్రభుత్వ అల్టిమేటంపై జియంఆర్ స్పందిస్తూ గత 11 రోజులుగా శాంతియుతంగా నిరవధిక దీక్ష చేస్తున్న వారి సమస్యల్ని విని పరిష్కరించాల్సిన ప్రభుత్వానిదేనని తెలిపారు. వారిపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు.. జేపీఎస్ లు గత నాలుగు సంవత్సరాల ప్రొఫెషనరీ పీరియడ్ కూడా పూర్తి చేసుకున్నారని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ఈరోజు వారిని రెగ్యులర్ చేయాలని కోరుతున్నారని అన్నారు.అదేవిధంగా విధుల్లో ఉంటూ మరణించిన కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,పని ఒత్తిడి తగ్గించాలని కోరుతున్నారని,ఇవేమి గొంతెమ్మ కోర్కెలు కావని తెలిపారు. ప్రభుత్వం బెదిరింపులు మానుకొని వారి యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని జియంఆర్ డిమాండ్ చేశారు.

ఇంటర్ ఉత్తమ ఫలితాల్లో స్కాలర్స్ ప్రతిభ



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో స్కాలర్స్ జూనియర్ కళాశాలలో 2023 ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో అన్ని గ్రూపులలో రాష్ట్రస్థాయి మార్కులను స్కాలర్స్ విద్యార్థులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీధర్ మధుసూదన్ గుప్తా డైరెక్టర్ డాక్టర్ పి జగదీశ్వర్ డాక్టర్ జి వరప్రసాద్ రావు బి నాగేశ్వర్‌రెడ్డి డాక్టర్ సత్యనారాయణ రెడ్డి కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులను మెమొంటోలను అందజేసి శాలువాలతో సత్కరించారు. మొదటి సంవత్సరం బైపీసీ లో నందిని 434 మార్కులు, కే అరుణ 433, సోమయ్య నూర్ 432, జె మౌనిక 432, అత్యధిక మార్కుల సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే ప్రశాంతి 465 మార్కులు, 464 అత్యధిక మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఏపీ షఫీ 478 మార్కులు, ప్రథమ సంవత్సరం జి వర్ష 463 మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో బైపీసీ విభాగంలో 1000 మార్కుల గాను ఆర్ అంజలి 985 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో యం. ఇందు 985 మార్కులు, పి గాయత్రి 982 అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం యంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఏ శ్వేత 972 అత్యధిక మార్కులు సాధించిందన్నారు. రెండో సంవత్సరం ఎమ్మెల్సీలు 1000 మార్కుల గాను అక్షయ 954, అత్యధిక మార్కులు సాధించి వనపర్తిలో విజయ దుందుభి మోగించారు.

ఇంటర్ ఫలితాలలో సీవీ రామన్ హవా

నవతెలంగాణ - వనపర్తి రూరల్

మంగళవారం ప్రకటించినటువంటి ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో సివి రామన్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించి విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సివి రామన్ కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందము నిరంతరము కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఐపీలు మంచి మార్కులు సాధించినట్లుగానే ఎంసెట్ లో కూడా మంచి మార్కులు సాధించి టాప్ టెన్ ఇంజనీరింగ్ కాలేజీలలో మరి మెడికల్ కాలేజీలలో సీట్లను సంపాదించి మీ ఉద్యోగాల భవిష్యత్తుకు నాంది పలకాలని వారన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 142 మంది ఉన్నారని తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 122 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఎస్ పల్లవి9 88, యం అలేఖ్య 986, కే శిరీష 986, ద్వితీయ సంవత్సరం బైపీసీ లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు యం సుమిత్ర 982, కె హంస వాహిని రెడ్డి 980, డి వెంకటేష్ 980, ద్వితీయ సంవత్సరం ఎంఈసిలో ఎస్ శుభాంఫీ 961, వి శివకుమార్ గౌడ్ 911, ద్వితీయ సంవత్సరం సీఈసీ లో అత్యుత్తమ మార్కులు , బి సౌమ్య 967 సి రాజేశ్వరి 952 అత్యధిక మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో అత్యుత్తమ వర్కులు సాధించిన కే లావణ్య 466, నిఖిత 465, తన్మయశ్రీ 464, సాయి తేజ 464 ,మొదటి సంవత్సరం బైపిసి లో అశోక్ 430, వైష్ణవి 425, మొదటి సంవత్సరం ఎమ్ ఈసీ లో బి గోవర్ధన్ 492, దీపిక 492 మొదటి సంవత్సరం సాధించారు. సీఈసీ లో ఎండి రేష్మ 468 మదన్ గోపాల్ 452 అత్యధిక మార్కులతో వనపర్తి జిల్లాలో విజయదుందువి మోగించారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పెద్దమందడి : మండలంలోని ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ తెలిపారు. పెద్దమందడి గిరిజన గురుకుల కళాశాల బాలురులో ద్వితీయ సంవత్సరం 96శాతం మొదటి సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఏ పవన్ 987/1000. ఎం సంతోష్ 976/1000, ద్వితీయ సంవత్సరం బైపీసీలో పీ. వెంకటేష్ 946/ 1000, ఆర్ ప్రదీప్ 949/1000, మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీ సాయి 449/470, ఎం అంజిలాలు 435/470, మొదటి సంవత్సరం బైపిసి లో ఎన్. కుమార్ 410/440, ఆర్ రమేష్ 392/440. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 100శాతం, బైపీసీలో 98శాతం, మొదటి సంవత్సరం ఎంపీసీలో 94శాతం, బైపీసీలో 95శాతం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ధరణి 952/1000, విజయ 951/1000, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 984/1000, రజిత 983/1000, మొదటి సంవత్సరం ఎంపీసీలో భావన 453/470, బైపీసీలో గీత 421/440 సాధించారు. పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహేష్ 926/1000, బైపీసీలో కవిత 926/1000, మొదటి సంవత్సరం ఎంపీసీలో శాలిని 380/470, బైపీసీలో లావణ్య 341/440 సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు తీసుకువచ్చి గ్రామానికి, మండలానికి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయా కళాశాలల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాల్సిందేనని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 12 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. పంచాయతీ కార్యదర్శులు చాలా న్యాయమైన పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వమేమూడు సంవత్సరాలకు రెగ్యుల రైజ్ చేస్తామని, తరువాత ఒక ఏడాది పెంచి చేస్తామని విధుల్లోకి తీసుకోవడం జరిగిందని తర్వాత ఒక సంవత్సరం పెంచుతూ ప్రకటించిందని నాలుగేళ్లు పూర్త యిన ఇప్పటివరకు రెగ్యులరైజ్ కాలేదన్నారు.దీంతో జూని యర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెకు పూను కున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా సమ్మె హక్కు మీకు లేదని ఒప్పందంలోని సమ్మె చేయడానికి అవకాశం లేకుండా వీధుల్లో చేరారని 9వ తేదీ రోజు సాయంత్రం ఐదు గంటల వరకు అందరు విధుల్లో చేరాలని ,లేకపోతే శాశ్వతంగా విధులు తొలగిస్తామని ప్రభుత్వం ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు చేసే సమరశీల పోరాటాలకు సీఐటీయూ అండగా నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా ఉన్న వాళ్లంతా సమ్మె శిబిరంలో ఉన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రదీప్,జిల్లా కార్యదర్శి అరవిందు, జిల్లా ఉపాధ్యక్షులు మానస, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకానికి నిధుల కుదింపు

- జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



వీపనగండ్ల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కుదింపు చేసినట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండలంలోని గోవర్ధనగిరిలో ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీల దగ్గరికి మేకల ఆంజనేయులుతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ సభ్యులు శంకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎండీ. మహబూబ్ పాషాలు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో గత సంవత్సరం 68 మంది కూలీలకు డబ్బులు రాలేదని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఆరు వారాలు పనిచేసిన కూలీలకు ఇప్పటివరకు డబ్బులు రాలేదన్నారు. పనిచేసిన 15 రోజుల్లో కూలీ డబ్బులు చెల్లించాలని నిబంధనలు ఉన్న ఎక్కడ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి కుదింపు చేస్తూ నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. రోజు కూలి రూ. 600లు చెల్లించాలని డిమాండ్ చే స్తూ .. 16వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్య క్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మౌలాలీ, చిన్న ఖాజా , పుల్లయ్య , వీరయ్య, వెంకటమ్మ, బుచ్చన్న గౌడ్ , రే వతమ్మ , ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

'జాగృతి' విజయదుందుభీ





వనపర్తి రూరల్ : గత సంవత్సరంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వనపర్తిలో పలు ర్యాంకులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సంవత్సరం జాగృతి జూనియర్ కాలేజ్ వనపర్తి విద్యార్థులు రాష్ట్రస్థాయి టాప్ మార్కులతో మరోసారి ప్రభంజనాన్ని సృష్టించారు. రెండో సంవత్సరం ఎంపీసీలో పీ. దేవిక 1000, మార్కులకు గాను 989, మా ర్కులు సాధించింది. ఎం శ్రావణి 985, జీ. శృతి 984 సాధక ఫిర్దోస్ 984, అత్యధిక మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం బైపీసీలో యు వైష్ణవి 1000 మార్కులకు గాను 988 అత్యధిక మార్కులు సాధించింది . రెండో సంవత్సరం సీఈసీలో 1000 మార్కుల గాను జి ప్రవీణ్ 971 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయదుందుభీ మోగించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో సానియా ఖాన్ 470 మార్కులకు గాను 465 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించింది. నెపిగ్న 464 మార్కులు, మేఘన 463 ,అంజలి 462 , అక్షిత 462 , మానస 461 రంగనాథ్, సాయి ప్రవీణ్ 461, జీ. కార్తిక్, రాహుల్ 460 మార్కులతో మరోసారి అత్యధిక మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి లో 440 మార్కులకు గాను నిఖిత 433, ఈ మహేష్ 433, ఈ సునీల్ 431 అత్యధిక మార్కులను సాధించి మరోసారి వనపర్తి జిల్లాలో సత్తా చాటారు. మొదటి సంవత్సరం సీఈసీ లో మేఘన 447 మాధవి 432 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్ గా నిలిచారు . అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మంగళవారం జాగృతి కాలేజ్ ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్, కళాశాల యాజమాన్యం విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి మెమెంటోలను అందజేశారు .

యువతీ,యువకులకు శిక్షణ

ఆత్మకూరు : ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పదో తరగతి ఆ పైన చదివిన యువతీ ,యువకులకు ఉచితంగా ఎలక్ట్రీషన్, సోలార్ నర్సింగ్ ,హెూటల్ మేనేజ్మెంట్, నర్సింగ్, బ్యూటీషియన్, కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచితంగా రూం , భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్లు పొందవచ్చు అని పేర్కొన్నారు. వీటికి జీతం రూ. 15వేల నుంచి రూ. 18వేల వరకు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 7671844901, 9701442747నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని దుంపయి కుంటలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని మక్తల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి సీపీఎం బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1997 నుంచి సర్వే నెంబర్ 586, 587లో గల భూమి కి సంబంధించి సంవత్సరాలు గడుస్తున్న అక్కడ పొజిషన్ చూపించకపోవడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేసుకోలేకపోయారని అన్నారు. గత ఎనిమిది నెలలుగా సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని లబ్ధిదారులు పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించగా ఉన్నతాధికారులతో చర్చించి అర్హులైన వారికి న్యాయం చేస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అమరచింత పట్టణంలో చేనేత బీడీ కార్మికులు పేదలు అధిక సంఖ్యలో నివసిస్తున్నారని లక్షలు వెచ్చించి ప్రైవేటు ఫ్లాట్లను కొనే పరిస్థితి లేదని అందుకే దుంపయ్ కుంటలో ప్రభుత్వ స్థలాల్లో పేదలందరి గుర్తించి పట్టాలు ఇవ్వాలని,ఆ స్థలంలో పొజిషన్ చూపించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ఐదు లక్షలతో ఇల్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏం.డీ. జబ్బార్, సీపీఎం సీనియర్ నాయకులు ఏం.డీ. మహిమూద్, అమర చింత మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపి ,బీ వెంకటేష్ , ఎస్ అజయ్, ఏ బుచ్చన్న, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీఅందజేత



ఆత్మకూరు : మండలంలోని జూరాల గ్రామానికి చెందిన రాజయ్య కుమారుడు మల్లికార్జున్‌కు ముఖ్యమంత్రి సహాయనిధినిది కిం మంజూరైన లక్ష రూపాయల విలువజేసే చెక్కును మక్తల్ ఎమ్మెల్యే చిట్టెన్ రామ్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జూరాల సర్పంచ్ మహిమూద, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి

వనపర్తి రూరల్ : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రచార కమిటీ సభ్యులు శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం అని, భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు తెలుసుకొని ముందడుగు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, కావలి కురుమయ్య, ఈ రవికుమార్ కే అంజనేయులు, జి ఆంజనేయులు, జి రవికుమార్ , పి బాబు , హరీష్ , వీరయ్య , ఉత్తేజ్ , సురేష్ , శాంతన్న , కురుమయ్య , రాజేందర్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఆత్మకూరు : ఆత్మకూరు , అమరచింత మండలాల పరిధి లోని సింగంపేట అడ్డరోడ్డు సమీపంలో గుర్తుతెలియని మగ వ్యక్తి అందాజా 45 నుంచి 50 సంవత్స రాల్లోపున్న వ్యక్తి మృత దేహం లభ్యమైనట్లు ఆత్మకూరు ఏఎస్ఐ బీచ్ పల్లి మంగళ వారం ఒక ప్రకటనలు తెలిపారు. ఇతను రెండు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు.ఎండా కారణంగా శరీరం నల్లగా మారిందని, మృత దాహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ంచినట్లు తెలిపారు.ఈ మృతదేహం ఆచూకీ తెలిసినవారు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఏఎస్ఐ సూచించారు.



కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్న కేంద్రప్రభుత్వం

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మోషే



ఆత్మకూరు : కేంద్రప్రభుత్వం కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్నదని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు మోషా అన్నారు. బీజేపీకి హటావో దేశ్‌కి బచావో అనే నినాదంతో సీపీఐ ప్రజాపోరు యాత్రలో భాగంగా మంగళవారం అమరచింత మండలంలో కొనసాగింది. ఈ కార్యక్రమం మండలంలోని సింగంపేట, మస్తిపురం, నందిమల్ల, చంద్రగట్టు, ఆర్ఆర్ సెంటర్, నందిమల్ల గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సంపదను బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు దోచిపెడుతున్నదని పేర్కొన్నారు. పేదలు రైతులకు సబ్సిడీలు ఇవ్వ వద్దు అన్న మోడీ కార్పొరేట్లకు రూ.11 లక్షల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. కార్మికులు అంటే బీజేపీ ప్రభుత్వానికి గిట్టదని ఆరో పించారు. ఇది సంపన్నుల ప్రభుత్వమని ఆరోపించారు. కార్మికుల చట్టాలను రద్దు చేసి నాలుగు కోట్లుగా విభజించి కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు .అదేవిధంగా ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచిందని అన్నారు. ఇది పెట్టుబడిదారులకు లాభం కోసమేనని విమర్శించారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు అబ్రహం , జిల్లా ,మండల నాయకులు భాస్కర్, నవీన్ , లక్ష్మీనారాయణ శెట్టి , మల్లేష్ ,లింగన్న, విజయరాములు ,తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో మభ్యపెడుతున్న బీజేపీ : సీపీఐ

వీపనగండ్ల : ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతం పేరుతో బీజేపీ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ ఫయాజ్ అన్నారు. మండలంలోని కల్వరాల్ల ,గోపాల్దిన్నె, పుల్గర చర్ల, గోవర్ధనగిరి గ్రామాలలో బీజేపీ కో హటావో, దేస్కో బచావో అనే నినాదంతో పాదయాత్ర ఆయా గ్రామాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ 2014 ముందు కాంగ్రెస్ హయాంలో గ్యాస్ సిలిండర్ 475 ఉండేదని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1200లకు పెంచిందన్నారు. డీజిల్ , పెట్రోల్‌లు లీటర్‌కు వంద రూపాయలకు పెంచిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు , ప్రతి ఒక్కరి రైతు అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని మాట తప్పారని విమర్శించారు. కార్పొరేట్ , పెట్టుబడిదారీ సంస్థలకు రాయితీ లు కల్పిస్తూ పేద ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండల నాయకులు శ్రీనివాసులు, తుమ్మల శివుడు, కిరణ్ , గోపాల్, ఏ ఐ ఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత











వీపనగండ్ల : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 54శాతం, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఫస్ట్ ఇయర్లో 94 మంది విద్యార్థులకు గాను 51 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ లో 75 మందికి గాను 68 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో జానకి రాముడు 470 మార్కులకు, గాను 409 మార్కులు, జ్ఞానేశ్వరి 470 మార్కులకు 40 3, బైపీసీలో ఎండీ ,నేహా 440 గాను 379, చరణ్ 4 40 కిగాను 372, సీ ఈ సీ లో పూజిత 500 మార్కులకు గాను 438, రజిత, 500 మార్కులకు గాను 387 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఎంపీసీ లో కార్తీక్ 1000 మార్కులకు గాను 940, సింధు, 1000 మార్కులకు 927, బైపీసీలో, మమత 1000 మార్కు ల గాను 934, అనూష 1000 మార్కులకు గా ను 886, సీఈసీ లో లింగేశ్వర్ 1000 మార్కు లకు గాను 863, అజయ్ 1000 మార్కులకు గాను 770 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.



ఇంటర్‌లో రావూస్ విద్యార్థుల ప్రభంజనం

వనపర్తి రూరల్ : 2023 ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రావుస్ కళాశాల వనపర్తి విద్యార్థులు విజయదుందుబీ మోగించారు. రెండవ సంవత్సరం బైపీసీ విభాగంలో 1000 మార్కులకు ఎం అనుష 975 మార్కులు సాధించింది.ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను కే సౌజన్య 976 మార్కులు, సీఈసీలో 1000 మార్కులకు గాను ఎం భవ్యశ్రీ 975 మార్కులు, ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను గ్రా మ్ చరణ్ గౌడ్ 953 మార్కులతో సంచలన ఫలితాలు సాధించారు .ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను యాస్మిన్ తబస్సుమ్ 426 మార్కులు, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఈ గాయత్రి 426 మార్కులు, సీఈసీలో 500 మార్కులకు ఎం. అఖిల 490 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పీపీ ఎస్ఎన్ ప్రసాద్ , కళాశాల యాజమాన్యం అభినందించారు.

బొడ్రాయి ప్రతిష్టకు విరాళం అందజేత



పెద్దమందడి : అడ్డకల్ మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన గణపతి, లోకేశ్వర స్వామి, సీతారాముల, కురుమూర్తి స్వామి దీపస్తంభం, బొడ్రాయి ప్రతిష్టకు మంగళవారం పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి దేవాలయ పనులను పరిశీలించి, రూ.1,01,116/లు (ఒక లక్ష ఒక వేయ్యి నూటపదహారు రూపాయలు)విరాళంగా ఆలయకమిటి సభ్యులకు, గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. అలాగే 14న ప్రతిష్ట రోజు సాయంత్రం సీతారాములు కళ్యాణం రోజు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీపీ తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ.సత్యారెడ్డి, వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మనిగిళ్ల తిరుపతిరెడ్డి, తిరుపతయ్య ,బాలు, శివ, వివేక్, నరేష్, సర్పంచ్ పద్మ నర్సింహ, ఎంపీటీసీ గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి, మోహన్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, గురు భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మన్నెపు రెడ్డి, మన్యంకొండ, నాయకులు ఎం.శ్రీధర్, నరసింహ, వీరస్వామి, వెంకటేష్, యాదయ్య, కురు మూర్తి, శేఖర్ రెడ్డి, శివ, మన్యం, రసూల్ పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి



కొత్తకోట : వీవోఏ ల కష్టానికి కనీస వేతనం రూ. 26 వేలు చెల్లిం చడంతో పాటు తదితర డిమాండ్లను వెంటనే రాష్ట ప్రభుత్వం నెరవేర్చాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారంతో 23 రోజులు నిరసన కార్యక్రమం సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాట్లా డుతూ ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో బతుకు బండీని లాగిస్తు న్నారన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీవోఏలను సీసీఓలుగా ప్రమోషన్ కల్పించా లన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు బీ.నిక్సన్, అధ్యక్షుడు నర్సి ములు, అరుణ, శ్రీవాణి, నీరజ, లావణ్యలు పాల్గన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
బుధవారం 10 మే 2023

బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరికలు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 50 మంది నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. మంగళవారం హైదరాబాదులోని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు గొర్ల వెంకటస్వామి , పార్టీ నాయకులు పి స్వామి, పాండురంగారెడ్డి, గోసంగి రాములు కార్యకర్తలు వున్నారు.

రూ. 35 లక్షల సీసీ రొడ్లు మంజూరు..

వెల్దండ : వెల్దండ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ. 35 లక్షల నిధులుసీసీ రోడ్ల నిర్మాణం మంజూరు చేశారని ఎంపిపి విజయ జైపాల్ నాయక్ , వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ విజయ ,వైస్ ఎంపిపి శాంతి మాట్లాడుతూ.. వెల్దండ గ్రామంలో రూ.10 లక్షలు,రాచూర్ గ్రామానికి రూ. 5 లక్షలు ,పోతేపల్లి రూ.5 లక్షలు, చెదురుపల్లి రూ. 5 లక్షలు చేరుకూర్ రూ. 5 లక్షలు , కొట్ర గ్రామానికి రూ. 5 లక్షలు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తన నిధుల నుండి మంజూరు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు జైపాల్ నాయక్ , గోపాల్ నాయక్, కాడు రాం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో విజేత జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ

కందనూలు : మంగళ వారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం లోని విజేత జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.బైపీసీ గ్రూప్ కు చెందిన ముడవత్. శివాని 428/440 మరియు ముడవత్. భారతి 427/440 మార్కులు సాధించి జిల్లా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు.వీరిని కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ముద్దమ్. శ్రీనివాస్ యాదవ్, అధ్యాపకులు విజయలక్ష్మి, మోహన్,రములుట్, జయశ్రీ, భార్గవి, అరవింద్, రఘు అభినందించారు.

గీతాంజలి జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

కందనూలు : మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో స్టేట్ మూడవ ర్యాంకు డిస్టిక్ ఫస్ట్ ర్యాంకు సాధించిన పి రూప 470/466, బైపీసీ మొదటి సంవత్సరంలో వైష్ణవి డిస్టిక్ ఫస్ట్ ర్యాంక్ 440/423, ఎంపీసీ సెకండియర్ లో వేణు వంశీ987, బైపిసి రెండవ సంవత్సరం ఎం సిద్దార్థ984 బైపీసీ మొదటి సంవత్సరం పి వైష్ణవి440/423 విద్యార్థులు మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు విద్యార్థులను అభినందించారు.

తెలుగు సాహిత్యంలో ఉత్పత్తి వృత్తులు అధ్యయన సెమినార్

బిజినేపల్లి : శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ పాలెం కళాశాల ఏర్పడి 60 సంవత్సరాలైనా సందర్భంగా కళాశాలలో తెలుగు సాహిత్యంలో ఉత్పత్తి వృత్తులు- అధ్యయనం అనే అంశంపై ఈనెల 10, 11 తేదీలలో రెండు రోజుల జాతీయ సెమినారు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు

గర్భవతులకు టిఫ స్కానింగ్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలోని గర్భవతులకు శుభవార్త. ప్రతి మంగళవారం, గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గర్భవతులకు ఉచిత టిఫిన్ స్కానింగ్ సౌకర్యం కల్పించారు. ప్రతి గర్భవతికి 19 నుంచి 24 వారాల మధ్య తప్పనిసరిగా టిఫ స్కాన్ చేయించాలి

గర్భవతులకు ఆరోగ్య వరప్రదాయిని కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 21/12/2022 నాడు 9 జిల్లాల్లో గర్భవతులకు కేసీఆర్ న్యూట్రిషన్ కి పథకాన్ని ప్రారంభించింది. అందులో ఒకటి మన నాగర్కర్నూల్ జిల్లా.గర్భవతులలో రక్తహీనతను అరికట్టి, మంచి పోషణ స్థాయిని పెంచి,సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించి మరియు మాతా శిశు మరణాలను తగ్గించదమే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి గర్భవతికి 13 నుంచి 27 వారాల మధ్య మొదటి న్యూట్రిషన్ కిట్ 28 నుంచి 34 వారాల మధ్య రెండవ న్యూట్రిషన్ కిట్ అందజేస్తారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని గర్భవతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె సుధాకర్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ దార్ల కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించారు. సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎంపిపి విజయ జైపాల్ నాయక్ కు సర్పంచ్ దార్ల కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రామచంద్రి, అంజయ్య, గోరంట్ల జగన్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి..



వెల్దండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు వైద్య శిబిరం గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ అన్నారు. మండల పరిధిలోని పోతే పల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని సర్పంచ్ వెంకటమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదయ్య , కిరణ్ యాదవ్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని బుధవారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మారేడుమాన్ దిన్నే గ్రామానికి వస్తున్నట్లు జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండల బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

వెల్దండ మండల టాపర్ గా భూమిక..

నవ తెలంగాణ వెల్దండ


ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయ విద్యార్థి భూమిక బైపీసీ విభాగంలో 967 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. తెలంగాణ మోడల్ స్కూల్లో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఉజ్వల 950 మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచారు.వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రథమ సంవత్సరం 70శాతం ఉత్తీర్ణత , తియ్య సంవత్సరం 56శాతం ఉత్తీర్ణత , తెలంగాణ మోడల్ స్కూల్ ప్రమాణ సంవత్సరంలో 52 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరం 45 శాతం ఉత్తీర్ణత , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 4.6 , ద్వితీయ సంవత్సరం 22 శాతం , ఎస్సీ గురుకుల విద్యాలయంలో ప్రథమ సంవత్సరం 53శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పూర్తి చేశారు. మండలంలోని ఆయా కళాశాలల ప్రథమ సంవత్సరం విద్యార్థులు 38%ఉత్తీర్ణతత , ద్వితీయ సంవత్సరంలో 45శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాలలో ప్రిన్సిపల్ లు తెలిపారు. 950 మార్కులు సాధించిన ఉజ్వలను భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్ల కుమార్ సెల్వకప్పి ఘనంగా సన్మానించారు.

సదరం ధ్రువీకరణ పత్రం దారులకు
శాశ్వత సదరం ధ్రువీకరణ పత్రాలిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవ తెలంగాణ కందనూలు

అర్హత కలిగిన 543 మంది తాత్కాలిక సదరం ధ్రువీకరణ పత్రం దారులకు శాశ్వత సదరం ధ్రువీకరణ పత్రం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్‌లో పి డి. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సదరం జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెర్ప్ సిఈఓ హైదరాబాద్ సూచనల మేరకు దివ్యంగులకు పెన్షన్ తీసుకోవడంలో ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు నాగర్ కర్నూల్ జిల్లాలో అర్హులైన 543 మంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్ పొందిన వారికి ప్రత్యేక సదరం క్యాంపు ఏర్పాటు చేసి అందులో శాశ్వత సదరం ధ్రువీకరణ పత్రం జారీ చేయడం జరుగుతుందన్నారు. తాత్కాలిక ధృవపత్రం కలిగిన దివ్యంగులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సదరం ధ్రువీకరణ పత్రం తీసుకోవడం లో జాప్యం కావడం, కొన్నిసార్లు



మరచిపోవడం వల్ల వారి పెన్షన్లు నిలిచిపోతున్నాయని ఈ ఇబ్బందిని అధిగమించడానికి శాశ్వత సదరం సర్టిఫికెట్లు జారిచేయనున్నారు.ఇందుకోసం గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి దివ్యంగులకు ఇబ్బందులు కలుగకుండా సదరం క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన మేరకు స్లాట్ లు పెంచాలని తెలిపారు. సదరం క్యాంపు ఏర్పాటు, స్లాట్ బుకింగ్, క్యాంపు ఎక్కడ పెట్టారు, దరఖాస్తుదారు ఏ సమయంలో రావాలి అనే పూర్తి వివరాలకు ఫ్లెక్స్ బ్యానర్, ఇతరత్రా మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. క్యాంపు లో దివ్యంగులకు ఇబ్బందులు లేకుండా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 17708 మంది దివ్యంగులకు శాస్వత సదరం సర్టిఫికెట్లు జారీ చేయగా తాత్కాలికంగా 4100 మందికి జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెల 400 మందికి సదరం స్లాట్ లు ఏర్పాటు చేసి అర్హులైన వారికి సర్టిఫికెట్ లు సకాలం లో అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పీడీఆర్డిఓ నర్సింగ్ రావు , జిల్లా వైద్య అరోగ్య అధికారి డా. సుధాకర్ లాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డా. రఘు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

నవతెంగాణ- తెలకపల్లి

ఇటీవల అకాల వర్షాల వలన దెబ్బతిన్నటు వంటి వరి,మామిడి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలకు వెంటనే ప్రభుత్వము నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం శిక్షణ శిబిరాల ఆహ్వాన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో అకాల భారీ వర్షాల వలన వరి మామిడి మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్ల బావి తదితర నాలుగు గ్రామాలలో వేరుశనగ పంటలు దాదాపుగా 100 ఎకరాల్లో మొలకలు వచ్చి బూజు పట్టి రంగు మారి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరానికి 40000



రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయారని తక్షణమే నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నత్తనడకన తూకాలు కొనసాగుతున్నాయని వరి కొనుగోలులో వేగం పెంచాలని, వర్షాల వలన తడిసిపోయిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వము కొనుగోలు చేసి తూకాలల్లో మోసం లేకుండా తరుగు లేకుండా రైతులకు డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న నిజమైన పోడు రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని అమ్రాబాద్ మండలంలోని లక్ష్మాపూర్ ఇతర గ్రామాలలో దాదాపు మూడు సంవత్సరాల క్రిందట పోడు పట్టాలు మంజూరై నేటికీ పంపిణీ చేయకుండా జిల్లా కలెక్టర్ అటవీశాఖ అధికారులు తాత్సారం చేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గతంలో మంజూరైన పోడు హక్కు పత్రాలు రైతులకు అందివ్వాలని ఆయన కోరారు జిల్లాలో పత్తి రేట్లు తగ్గడంతో నేటికి కూడా రైతులు ఇళ్లల్లో పత్తి నిల్వలు ఉన్నాయని నిల్వ ఉన్న పత్తిని ప్రభుత్వము మద్దతు కొనుగోలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు ,జిల్లా అధ్యక్షులు సి బాల్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ లక్ష్మణ్ ,తెలకపల్లి సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, నారాయణపేట జిల్లా అధ్యక్షులు అశోక్ ,జిల్లా ఆఫీసు బేరర్ పి.శివ జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు, శ్రీ రామ్ నాయక్, సిఐటీయూ నాయకులు విజయ్ గౌడ్ ,నందిపేట భాస్కర్ ,రమేష్, తిరుపతయ్య, నడిపయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి: బిఎస్పి

నవతెలంగాణ- తెలకపల్లి

జే పీ ఎస్, ఓ పి ఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షులు ఆర్ శివ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మండల బహుజన సమాజ్ పార్టీ నాయకులు మంగళవారం మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, తెలకపల్లి మండల బీఎస్పీ అధ్యక్షులు ఆర్ కే శివశంకర్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, ఉపాధ్యక్షులు సుల్తాన్, మండల నాయకులు బీమ్ పాగ్ మల్లేష్, రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ - వంగూరు

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే ఎంతటి వారి కైనా చర్యలు తప్పవు అని ఎస్సై కురుమూర్తి అన్నారు. మంగళవారం ఉదయం దుందుభి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వంగూరు పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అనుమతులు లేకుండా అక్రమంగా తరలించేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం పట్టుకున్న నాలుగు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ బాలికల ప్రతిభ

నవతెలంగాణ- కొల్లాపూర్

ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన కొల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినులు మంగళవారం తెలంగాణ ఇంటర్మీడి యట్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విద్యా సంవత్సరం విద్యార్థి అయిన లత 937/1000 జిల్లాస్థాయి మార్కులను సాధించారు. అలాగే సిఈసి మొదటి సంవత్సరం విద్యార్థి అయిన బి కళ్యాణి 453/500 రాష్ట్రస్థాయి మార్కులను సాధించారు.బైపిసి రెండవ సంవత్సరం విద్యార్థి డి ఐశ్వర్య 880/1000 మార్కులు.బి శిరీష 850/1000 జి సంధ్య 810/1000 సీఈసీ ద్వితీయ సంవత్సరం కె లక్ష్మి 784/1000 సాధించారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలోనే ఆణిముత్యాలు...

నవ తెలంగాణ - వంగూరు

కార్పొరేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య ఉంటుందని వంగూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఇందుకు నిదర్శనం మీనుగు మల్లేష్ ను కళాశాల బృందం అభినందించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ లావణ్య 894, బైపీసీ పూజిత 890, మొదటి సంవత్సరం ఎంపీసీ హర్షిని 442, బైపీసీ విద్యార్థిని వర్షిని 438, ఈ విధంగా 94.7 శాతం మార్కులు సాధించారని అభినందనలు తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మెరిసిన మైనార్టీ గురుకుల విద్యార్థులు

కందనూలు : మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మైనార్టీ గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట్, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో కొనసాగుతున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలల ప్రిన్సిపాల్ను ఉపాధ్యాయులను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనార్టీ గురుకులాల్లో 87.3 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ప్రతి ఏడాది మైనార్టీ గురుకుల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించి.. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. మొన్న ఇంటర్ ఫలితాల్లో విజయభేరి మోగించారు. ఈ ఫలితాలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్లే సాధ్యమయ్యాయన్నారు. జిల్లాలోని మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మైనార్టీ గురుకులాలు కృషి చేస్తున్నాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

11న హజ్ శిక్షణా శిబిరం

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదీన రూబీ గార్డెన్ లో హజ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ అన్నారు. మంగళవారం జిల్లా సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోనీ హజ్ యాత్రికులు ఈ శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నిష్ణా తులైన ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులచే హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎంపికైన హజ్ యాత్రికులు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ కు చెందిన వారు ఉదయం 10 గంటలకు శ్రీపురం రోడ్డు న గల రూబీ గార్డెన్ లో నిర్వహించే శిబిరానికి సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ సొసైటీ బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ హఖ్, మౌలా పీరా,సయ్యద్ అజీమొద్దిన్, మహమ్మద్ హమీద్,సయ్యద్ తాహెర్,సలీం, మోబిన్ ఖను,ప్రచార కార్యదర్శి నూరుల్ హఖ్ పాల్గొన్నారు.

ఐకెపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ- కల్వకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని గత కొంతకాలంగా ఐకెపి ఉద్యోగులు చేపట్టిన సమ్మె మరింత ఉధృతం అవుతుంది. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ఐకెపి ఉద్యోగుల సమ్మెకు వివిధ ప్రజాసంఘాల కార్మిక సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఉద్యోగులు శ్రీనివాస్ గౌడ్, దేవయ్య, సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ



సభ్యులు కురుమయ్య, జంగమ్మ, అనిత పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : న్యాయపరమైన వీవో ఏల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను విరమించేది లేదని మండల వివో ఏల సంఘం అధ్యక్షులు గండు వెంకటయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ, గోపాల్ నాయక్, మహేశ్వరి, రజని, సురేఖ, తిరుపతమ్మ, పార్వతమ్మ ,నజియా, శివలీల, శివమ్మ, సువర్ణ, కురుమయ్య, రాజు ,రమేష్, జగన్, కాశన్న ,ప్రవీణ్ పాల్గొన్నారు.

తెలకపల్లి : వివోఎల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు26వేలరూపాయలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన సమ్మె దీక్షలు మంగళవారం 23వ రోజుకు చేరుకున్నాయి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 18 సంవత్సరాల నుండి మహిళా సంఘాలకు వివో ఏ లు ఆర్థికంగా, సామజికంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వివో ఏ ల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కోశాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నటక ప్రదర్శనకు ప్రోత్సాహం అందజేత..

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో గ్రామ కళాకారులు నిర్వహి స్తున్నారు. ఎల్లమ్మ నాటక ప్రదర్శనకు టిఆర్ ఎస్ నాయకులు , వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్ సమ కూర్చిన రూ. 30 వేల ప్రోత్సాహకం కుటుంబ సభ్యులు కిరణ్ యాదవ్ , లక్ష్మీ నారాయణ, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి , నాయకులు కడురం లు నిర్వాహకులకు మంగళవారం అందజేశారు. ప్రాచీన కలలకు జీవం జీవం పోసే విధంగా నాటకాలు వేయడం అభినందనీయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదయ్య, బురం లక్ష్మణ్ , రాజు, వెంకటయ్య, తానేష్ యాదవ్ , బక్కయ్య గౌడ్ నాటక భక్త బృందం పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - తెలకపల్లి

మండలంలోని ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలను సాధించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె సాయిలత మంగళవారం తెలిపారు. మండలంలో మొత్తం4 ఇంటర్మీడియట్ కళాశాలలు ఉండగా అన్ని కళాశాలలో మంచి ఫలితాలు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు గురుకుల బాలికల కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో పి సింధు 972, ఈ గాయత్రి953, కె ప్రహసన952, బైపీసీలో పి గాయత్రి963, పి శిరీష954, కే మీనాక్షి954, ఏ అనూష954, ఏ మమత954, మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ఆర్ పారిజాత458, ఏ రాధిక452, ఏ భానుమతి 451, పి అనురాధ451, బైపీసీలో ఏ కీర్తన 425, ఎం మహాలక్ష్మి418, కే కల్పన411 , పి అఖిల411 అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర కళాశాలలో, కస్తూర్బా గాంధీ పాఠశాలలో, ఆర్ జి రెడ్డి జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయంలో ఏ లావణ్య 964, శిరీష913, సీ ఈ సీ ద్వితీయలో పి శ్వేత 867, ప్రథమలో జి శివకుమార్ 424 మార్కులతో మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం ప్రకాష్ రెడ్డి తెలిపారు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలల ప్రిన్సిఫల్స్, నిర్వాహకులు అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్‌లో చరణీ ఉత్తమ ప్రతిభ

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన పుట్ట కృష్ణవేణి రాములు సర్పంచ్ కుమార్తె పుట్ట చరణీ ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను 429 మార్కులు సాధించినట్లు చరణ తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం ప్రభుత్వం ఇంటర్ ఫలితాలును ప్రకటించడంతో ఆన్లైన్లో చూసుకున్న ధరణి అనే అమ్మాయి కి బైపీసీలో 440 మార్కులకు గాను 429 మార్కులు వచ్చాయని చరణీ తల్లిదండ్రులు తెలిపారు. చరణి అనే అమ్మాయి పదవ తరగతిలో కూడా మండలంలో అధిక మార్కులు సాధించి ప్రశంసా పత్రాలను అందుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం హైదరాబాదులోని శ్రీ చైతన్య కాలేజీ ఉప్పల్ లో బైపిసి చదివి 440 మార్కులకు గాను 429 మార్పులు సాధించినందుకు చరణీ కి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

అకాల వర్షంతో.. అపార నష్టం..

- వెల్దండ మండలంలో ఈదురుగాలులతో భారీ వర్షం..
- తడిసిన వరి ధాన్యం.. ఆందోళనలో రైతులు

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కారణంగా మండల పరిధిలోని రాగాయిపల్లి గ్రామ సమీపంలో వరి ధాన్యం పూర్తిగా తడిసి వర్షపు నీటిలో కొట్టుకుపోయిన సంఘటన



చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాగపల్లి గ్రామ సమీపంలోని స్పెక్ట్రా వెంచర్ లో సమీప గ్రామాలైన పెద్దాపూర్, గొల్లపల్లి , రాగాయిపల్లి , సమీప తండాల నుంచి రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టేం దుకు వెంచర్లోని రోడ్లపై వడ్లను , మొక్కజొన్న పంటలను ఉంచారు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో వర్షం నీటి కారణంగా వరి మొక్కజొన్న పంటలు పూర్తిగా తడిసిపోయాయి. ఈదురు గాలులతో కూడిన వర్షం నుండి తమ పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటూ తాట్పలిన్ కవర్లు తప్ప ఎందుకు ప్రయత్నించిన ఈదురు గాలుల కరణగా రైతుల శ్రమ ఫలించలేదు. దీంతో వర్షపు నీరు రోడ్లపైకి చేరి రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం , మొక్కజొన్న పంటలు వరద నీరులో కొట్టుకుపోయియాయి. అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంట తడిసిపోవడం ,వర్షపు నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి..

నవతెలంగాణ - ఊరుకొండ

కుటుంబ కలహాలతో యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊరుకొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ సభ్యుడు పోలె పవన్ కుమార్(23) పది రోజుల క్రితం కుటుంబ కలహాలతో క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పద రోజులుగా గాంధీ ఆసుపత్రిలో మృతువుతో పోరాడి మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతులను ప్రోత్సహించాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో ఉద్యానవన వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం ఆయిల్ ఫామ్ సాగు, వానకాలం పంటల సీజన్‌కు ఎరువులు సమకూర్చడం, రైతు బీమా తదితర అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగుకు రైతులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు లక్ష్యాన్ని సాధించే విధంగా ప్రణాళికల రూపొందించాలని అన్నారు. జిల్లాలో 1 లక్ష 25 వేల ఆయిల్ ఫామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వచ్చే కాలంలో పంటల సీజన్ నాటికి జిల్లాకు కావలసిన అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉండే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతు బీమా అమలు త్వరిత గతిన చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : సీఐ



ఊట్కూర్ : పోలీస్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ సీఐ సీతయ్య అన్నారు. మంగళవారం కర్ణాటక రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన మండలంలోని సమస్తపూర్ చెక్ పోస్టను సీఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది, రెవెన్యూ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని 24లి7 విధులు నిర్వర్తి స్తూ వాహనాలను తనిఖీ చేయాలన్నారు. వాటి వివరాలను రిజిస్టర్లు నమోదు చేయా లని సూచించారు. కర్ణాటక ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బు, చీరలు తదితర వంటివీ రవాణా జరగకుండా చూడాలన్నారు. చెక్ పోస్ట్ దగ్గర పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి ఆరేళ్ల జైలు శిక్ష

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ నిందితుడికి ఆరేళ్ల శిక్ష, అరవైవేల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. తేదీ 20 అక్టోబర్ 2020 లో ఎరుకలి కాశమ్మ ఎరుకలి కథలప్ప 45 పిడెంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తన భర్త ఇంటి నుంచి తేదీ 19 అక్టోబర్ 2020 న ఉదయం 11 గంటల సమయం ఇంటి నుంచి పందుల కావలి కోసం వెళ్లి రాత్రి ఆయన సందర్భంగా రానందున చుట్టుపక్కల వెతికిన ఆచూకీ తెలియలేదు. దీంతో మరుసటి రోజు ఉదయం నేరస్తుడు అగు కంచరి హనుమంతు వ్యవసాయ పొలంలో నిర్లక్ష్యంగా చేనుకు అక్రమంగా కరెంటు పెట్టినందున అట్టి కరెంటుకు తగిలి తన భర్త చనిపోయాడనే ఫిర్యాదు పై దామరగిద్ద పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై రాంబాబు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పేట సీఐ శ్రీకాంత్ రెడ్డి పరిశోధన ప్రారంభించి నేరస్థులపై చార్జి సీటు కోర్టులో వేయగా అడిషనల్ పీపీ మురళీకృష్ణ 9 మంది సాక్షులను ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా మంగళవారం తేదీ 9 మే 2023 రోజు జిల్లా సెషన్స్ జడ్జి మహమ్మద్ రఫీ నేరస్తుడికి 6 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ. 60 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా పేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన అడిషనల్ పీపీ మురళి కృష్ణని ,అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డిని, ప్రస్తుత సీఐ రవిబాబు, ఎస్ఐ శ్రీనివాస రావులను కోర్టు లైజనింగ్ అధికారి ఎఎస్సై బాలకృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయకుమార్, ఎల్లప్పలను ఎస్పీ అభినందించి రివార్డు అందించారు.

పిల్లలు బడిలో ఉండాలి

- మండల అభివృద్ధి అధికారి రమణారావు

ఉండవెల్లి : 18 సంవత్సరాల్లోపు పిల్లలు బడిలో ఉండాలని మానపాడు మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని చందూరు గ్రామంలో సందర్శించి అక్కడ పిల్లల తల్లులు, గర్భిణులు తీసుకుంటున్న జాగ్రత్తలపై సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. నెలలో ప్రతి రెండో మంగళవారం గ్రామాల్లో సందర్శించి గర్భిణులు, పిల్లల తల్లుల వంటి వాళ్లపై ఆరోగ్య విషయాలు తెలియపరచి పలు సూచనలు సలహాలు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లోనూ బాల్యవివాహాలు జరగకుండా చూడాలని స్థానికులకు సూచించారు. అలాంటివి జరిగితే వెంటనే పోలీసులు, అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ , పంచాయతీ కార్యదర్శి పరమేష్ , పరశు రాముడు, బాలింతలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఏపీఓ

ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టిన ఉపాధి పనులను అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి శివ నాయక్ పరిశీలించారు. మంగళవారం మండలంలోని కంచుపాడు గ్రామంలో మట్టి పనులను పరిశీలించి నిబంధనల ప్రకారం చేస్తే 272 ఉపాధి కూలీ లభిస్తుందనికూలీలకు తెలిపారు. కొలతలప్రకారం కూలీలు పనిచేస్తే గిట్టుబాటు లభిస్తుందన్నారు. కూలీల సంఖ్య పెంచాలని ఫీల్డ్ అసి స్టెంట్‌ను ఆదేశించారు. వీలైనంత త్వరలో కూలీలు సకాలంలో పనులు పూర్తి చేసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏ , కూలీలు పాల్గొన్నారు.

కార్యదర్శిగా ఎ. ఎల్లస్వామి

ఉండవల్లి : అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు రెగ్యులర్ కార్యదర్శిగా యూ. ఎల్లస్వామి మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నుంచి ప్రమోషన్ మీద అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు కార్యదర్శిగా నియామకం చేసినట్లు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు.. ఈ నియామకాలు చేసినట్లు పేర్కొన్నారు. పెబ్బేరు మార్కెట్ యార్డ్ కూడా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రాజ్యాంగ గ్రంథాన్ని అందజేయాలి

అలంపూర్ : ప్రతి పౌరునికి రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అలంపూర్ తాహసీల్దార్ కార్యాలయ అధికారులకు డీఎస్‌పీ (ధర్మ సమాజ్ పార్టీ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం ప్రతి ఒక్కరూ చదవడం ద్వారా, అందులోని విషయాలను తెలుసుకోవడం ద్వారా పౌరుడు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు కలిగి ముందుకు వెళ్లేందుకు అవగాహన వస్తుందని అన్నారు. ప్రతి పౌరునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా రాజ్యాంగాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు నరేష్ మహారాజ్, రేవా మహారాజ్, అభిషేక్ మహారాజ్, రామకృష్ణ మహారాజ్, బాబు మహారాజ్, అశోక్ మహారాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ ఇంకుడుగుంత నిర్మించుకోవాలి : అదనపు కలెక్టర్



నర్వ : గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేసుకొని నీటిని వృథా చేయకుండా చూడాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్ సూచించారు. మంగళవారం నర్వ మండలంలోని లంకాల్ గ్రామాన్ని సందర్శించి పర్యటించి మురికి కాలువలు, ఇతర పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించడం అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటింటికీ ఇంకుడు గుంతలను ఖచ్చితంగా నిర్మించుకోవాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. గ్రామంలోని పలు సమస్యలపై ఆరా తీశారు. మొత్తం మండలంలో 20 గ్రామాలలో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత ఉండేటట్లు చూడాలన్నారు. మండల పరిషత్ అధికారులు 20 గ్రామాలను 5 గ్రామాల చొప్పున విభజించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో ఏ ఈ పీ ఆర్,ఆయా శాఖల అధికారులు, సర్పంచి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

పురాతన బావుల సంరక్షణకు కృషి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి





ధరూర్ : జిల్లాలోని పురాతన బావులను సంరక్షించి, వర్షపు నీటిని ఆదా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌కుచెందిన ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లలో ఉండే పురాతన బావులను పరిశీ లించారు. పురాతన బావుల సంరక్షణ నీటి నిల్వలపై సంస్థ ప్రతినిధి కల్పనా రమేష్ తమ సంస్థ ద్వారా పురాతన బావుల సంరక్షణ, వర్షపు నీటి ఆదాచేయుటపై కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని చింతల్ పేటలో గల పురాతన బావిని కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో ది రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ సంస్థ నుంచి వచ్చిన కల్పన రమేష్, మున్సి పల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టణంలోని పురాతన బావులను సంరక్షించి వర్షపు నీటిని సంరక్షించడం, ఆర్చి నుంచి ముఖ ద్వారం దగ్గర మెట్లు కనిపించే వరకు మట్టి తీసివేయాలని, బావిలో పూడికతీయుట, కంపచెట్ల తొల గింపు మొత్తం క్లీన్ చేసి ప్లాంటేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మట్టి తీయుట, పుడిక తీయుట, డీ వాటరింగ్ చేయుట తదితర వాటిపై సరాసరి ఎస్టిమేషన్ సబ్మిట్ చేయాలని డీఈని ఆదేశించారు. జిల్లాలోని పురాతన బావుల సంరక్షణ , వర్షపు నీటి సంరక్షణకై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ నర్సిములు , ది రైన్ వా టర్ ప్రాజెక్ట్ హైదరాబాద్ కల్పన రమేష్ , డి ఇ సందీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గద్దెదించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



గట్టు : సీపీఐ ప్రజా పోరుయాత్ర మండల కేంద్రంలో గట్టు ఆలూరు,మాచర్ల, బల్గెర తదితర గ్రామంల్లో పర్యటించారు. దేశ ప్రజలను దగా చేస్తున్న దోపిడీ దారుల ఏజెంట్ నరేంద్ర మోడీ (బీజేపీ ప్రభుత్వాన్ని) గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బీజేపీ హటావో దేశ్ కీ బచావ్ అంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రజా పోరు యాత్ర నిర్వహించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరిస్తూ నయవంచన పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దేశంలోని అన్ని ప్రభుత్వ రంగాలు దివాలా తీసి తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ అంటూనే పేదలు సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుతూ కార్పొరేట్ ధనవంతులకు మాత్రం అచ్చేదిన్ తెచ్చారని అభిప్రాయపడ్డారు. పేదలకు మాత్రం సచ్చే దినాలు వచ్చాయని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కరువైందని పేరుకు మాత్రమే అంబేద్కర్ ఉచ్చరణ చేస్తూ పాలనలో మాత్రం భారత రాజ్యాంగ పీఠికకు ఉరి తాళ్ల పేనుతున్నారని మండిపడ్డారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశ సాంప్రదాయాలకు విరుద్ధంగా ఒకే దేశం ఒకే పన్ను ఒకే మతం అనే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక మోడీ ప్రభుత్వం కొనసాగేందుకు వీలులేదని రాబోయే సాధారణ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మోడీ మత రాజకీయ విధానాలకు రాజకీయ సమాధి కడదామని అన్నారు. ప్రజలు సీపీఐ ప్రచార జాతల్లో పెద్ద ఎత్తున భాగస్వాములై రాజకీయ చైతన్య ఒరవడిలో కలిసి రావాలని కోరారు. కర్షకులు, కార్మికులు అంటే బీజేపీ ప్రభుత్వానికి గిట్టదని ఆరోపించారు. ఇది సంపన్నుల ప్రభుత్వమని ఆరోపించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి నిర్వీర్యం చేసిందని, ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచిందన్నారు. తెరాస ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు విస్మరిస్తున్నారని ఆరోపించారు. సీపీఐ ప్రజాపోరు యాత్రలో సీపీఐ గద్వాల్ నియోజకవర్గం ఇన్చార్జి రంగన్న, వినోద్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెన్నయ్య, అసన్న, కళాకారుల బృందం జీవన్, కాసిం, శ్రీనాథ్, నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై సమీక్ష



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో డీఎస్పీ కే. సత్యనారాయణ పోలీస్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్ నాగ్రేవ్ కేసులపై సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్ నాగ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేదించాలి. కేసులలో శిక్షణ శాతం పెంచాలి. ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి 60 రోజులలో కోర్టులో చార్జి సీటు దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్ స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. దొంగతనాల నిర్మూలనకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని సూచించారు. రాబోయే ఎలక్షన్స్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వీపీఓ లు , పోలీస్ అధికారులు , సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సీఐలు సీతయ్య శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై లు సురేష్, పర్వతాలు, నరేష్, శ్రీనివాసులు, నరేందర్, విక్రమ్, విజయభాస్కర్, హరి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



గట్టు : మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మంగళవారం మండల సింగిల్ విండో చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, ప్రారంభించారు. రైతులు గ్రామంలో ఉండే ఏఈఓలను కలవాలని ఆయన తెలియజేశారు. తేమశాతం 17శాతం ఉండా లని తెలిపారు. ఏ గ్రేడ్ 2060 సి గ్రేడ్ 2040 రై తులు అందరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్ర మంలోసహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ మహేష్ , గట్టు మండల రైతుబంధు సమితి అధ్య క్షుడు రామ కృష్ణా రెడ్డి, బీఆరెస్ మండల నాయ కులు ఎస్. రా ము నాయుడు, జి బజారి, టీఆరెస్ వెంక టేష్, మీసాల బజారి, ఎం నరేష్, నర్సింహుల్ గౌడ్,పెద్ద రాముడు, నవీన్‌చారి, జయన్న, వీరేష్, అది కా రు లు, తిరుమలేష్, బ్యాంకు సిబ్బంది ఇస్మాయిల్ బె గ్, నర్సింహులు, రైతులు కుర్వ భీమేష్, కుర్వ సవారీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షుడికి సన్మానం



నర్వ : ఇటీవల తెలంగాణ దళిత జర్నలిస్టుల ఫోరం నర్వ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లన్ కోటి శంకర్‌ను మంగళవారం రాయికోడ్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా గ్రామం లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద శాలువా పూలదండలతో సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మల్లన్ కోటి శంకర్ మాట్లాడుతూ తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. అక్షరం అనే ఆయుదాన్ని ఉపయోగించి నిత్యం సమాజంలో జరిగే సంఘటనలను నిష్పక్షపాతం గా సేకరించి వార్తలు అందిస్తానని అన్నారు. దళిత జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేయటంతో పాటు, నేను పుట్టి పెరిగిన సమాజ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కందుకూరి శ్రీనివాసులు, మ్యాతరి గోపాల్ లు మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం తరఫున దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులుగా ఎంపికైన మల్లన్ కోటి శంకర్‌ను సన్మానించుకోవటం హర్షణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో జే చెన్నప్ప, ఆనంద్ మేస్త్రి, ఎం అరవింద్, కే రాము, అశోక్, శివశంకర్, ర మేష్, అనిల్, చింటు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ





గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంగళవారం వెలువడిన ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ విద్యార్థులు ఎం పీ హెచ్ డబ్ల్యూ సెకండ్ ఇయర్ లో గాయత్రి జోగులాంబ గద్వాల జిల్లా ఫస్ట్ 1000/ 973 మార్కులు, నందిని కి ర్యాంక్ సెకండ్ ర్యాంక్1000/968 మూడో స్థానంలో పి.బి ఉమ1000/963 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి స్థానంలో ఎం ఎల్ టి ఫస్టియర్ కే మహేష్ 500 గాను 477మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి తెలిపారు.

యువ సంఘర్షణ సభకు తరలిన నాయకులు



గట్టు : మండలం నుంచి సరూర్‌నగర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ యువ డిక్లరేషన్ సంఘర్షణ సభకు గట్టు మండల నుంచి నాయకులు భారీ కాన్వాయ్ తో బయలుదేరారు. గట్టు మండల అధ్యక్షుడు తుమ్మలపల రవితోపాటు శివరాజ్, మనోహర్, వీరేష్, రాఘు వేంద్ర, భీమేష్, రాము, విష్ణు, మంజునాథ్, అంజి నాయక్, మౌనేష్, నరేష్, వెంకటేష్, భీముడు, రాహుల్, అరవింద్, రమంజి, నరసింహులు, నాయ కులు, కార్య కర్తలు, యూత్ సభ్యులు అభిమానులు, గట్టు రవాన్న సైన్యం పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

ధరూర్ : నడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ అమ్మవారిని మంగళవారం ఉదయం ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి వై శైలజ రెడ్డి, కుమార్తె గౌతమి రెడ్డి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరుశరామ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. వారి వెంబడి పుటానుపల్లీ ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జీవేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మాయావతికి చిత్రపటానికి పుష్పాభిషేకం



గట్టు : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధినేత్రి మాయావతి రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు.. మాయావతి చిత్రపటానికి బహుజన సమాజ్ పార్టీ నాయకులు పుష్పాభిషేకం చేశారు. మంగళవారం మండలంలోని మాచర్ల గ్రామంలో బీఎస్పీ కార్యాలయంలో పుష్పాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరా రాజు, జోగులాంబ గద్వాల్ జిల్లా అల్ ఇండియా అంబేద్కర్ యువజన అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, గట్టు మండలం అధ్యక్షుడు వాసు, అజయ్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



ధరూర్ : హైదరాబాద్ లోని ముషీరాబాద్ నియోజకవర్గం కావాడిగుడ ఎన్టీఆర్ స్టేడియంలో మాజీ మంత్రి వర్యులు నాయిని నర్సింహా రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి మేనల్లుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్‌లో విద్యార్థుల ఉత్తీర్ణత

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత సాధించారు. మానవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 56 మంది విద్యార్థులకు 12 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ తెలిపారు. రెండో సంవత్సరంలో 73 మంది విద్యార్థులు గాను 36 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

విశ్వశాంతి విద్యార్థులు ప్రభంజనం

ఇంటర్మీడియట్ ఫలితాలలో అల్లంపూర్ చౌరస్తా లోని విశ్వశాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర , జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్పులు వచ్చిన ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో మునగాల జాహ్నవి 465 ,చాణిక్య 453 , పూజిత 450 మార్కులు సాధించారు. బైపిసి గ్రూపులో సందీప్ కుమార్ 432 మార్పులు కపిల్దుర్గ 413 అక్క నక్ష 394 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎండీ ముస్కాన్ 979, ప్రసీద భాను 969 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో షేక్ మమతా బేగం 958 , విద్యాలక్ష్మి 957 ,దివ్య 957 , భవాని 957 , సంగీతలక్ష్మి 956 మార్పులు సాధించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.